# తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి

1-1-18/73, 1ఫ్లోర్, శ్రీ టి. అంజయ్య కార్మిక సంక్షేమ భవనము,
దేవి థియేటర్ వెనుక, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, హైదరాబాద్ - 500 020.
ఫోన్ : 040 27634045, సెల్ 9704601594
email : wctlwb@gmail.com



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కార్మిక సంక్షేమము పెంపొందించుటకు కావలసిన ఆర్థిక సహాయం అందించుటకు ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము 1987 (తెలంగాణ అనుసరణ ఉత్తర్వులు 2014) చేసి, దీని ద్వారా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అట్టి నిధిని నిర్వహించుటకు సంక్షేమ మండలిని ఏర్పాటు చేసింది.

## చట్టపరిధిలోనికి వచ్చు కార్మికులు

దుకాణములు / సంస్థలలోను, కర్మాగారాలలోను, మోటారు రవాణా సంస్థలలోను, సహకార సంఘాలలోను, ధర్మాదాయ మరియు ఇతర ట్రస్టులలోనూ పనిచేయుచూ కార్మిక సంక్షేమ నిధికి జమచేయు కార్మికులు.

ప్రస్తుతం ప్రతి కార్మికుడు తనవాటాగా సంవత్సరమునకు రూ. 2/- చొప్పున, ప్రతి యజమాని ప్రతి కార్మికుని తరఫున రూ. 5/- ఈ నిధికి చెల్లించవలసియున్నది. ● ఈ మొత్తాన్ని రూ. 30/-, రూ. 70 /- గా పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. సంక్షేమనిధి రుసుము www.labour.telangana.gov.in సైట్‌లో ఆన్‌లైన్‌లో జమ చేయవలెను.

## సంక్షేమ మండలి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు

1. **వైద్యసహాయము :** క్యాన్సర్, కిడ్నీ, బ్రెయిన్ ట్యూమర్, గుండె జబ్బు, పక్షవాతము, ఎయిడ్స్, గర్భసంచి చికిత్స, ట్రామాకేర్ (ప్రమాదాలలో గాయాలకు చికిత్స) క్రింద చికిత్స పొందుతున్న కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు **రూ.20,000/-** ల వరకు ఆర్థిక సహాయము అందించబడును. చికిత్స ప్రారంభించిన సంవత్సరంలోపు ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకొనవలెను. ఇ.యస్.ఐ. వర్తించు కార్మికులకు మరియు యాజమాన్యం ద్వారా వైద్య సహాయము పొందుచున్న కార్మికులకు ఈ పథకము వర్తించదు. (ఎయిడ్స్ చికిత్స కొరకు డాక్టరు వ్యాధి నిర్ధారణ పత్రము సరిపోతుంది. ఇతర పత్రములు అవసరములేదు).
2. **ప్రమాదమరణ ఆర్థిక సహాయము :** ఈ పథకం క్రింద **రూ.30,000/-** లు చెల్లించబడుతుంది. కార్మికుడు ప్రమాదములో మరణించిన తేదీ నుండి సంవత్సరము లోపు అతని కుటుంబసభ్యులు దరఖాస్తు చేసుకొనవలెను.
3. **సహజమరణ ఆర్థిక సహాయము :** ఈ పథకము క్రింద **రూ. 10,000/-** చెల్లించబడుతుంది. కార్మికుడు మరణించిన తేది నుండి సంవత్సరములోపు అతని కుటుంబసభ్యులు దరఖాస్తు చేసుకొనవలెను.
4. **అంగవైకల్యానికి ఆర్థిక సహాయము :** ప్రమాదము కారణముగా అంగవైకల్యము సంభవించినచో **రూ॥ 20,000/-** వరకు ఆర్థిక సహాయము అందచేయబడును. ఇ.యస్.ఐ. మరియు నష్టపరిహారము చట్టము క్రింద వచ్చు కార్మికులకు ఈ పథకం వర్తించును. 1) అంగవైకల్యము 25% నుండి 40% వరకు **రూ.10,000/-** 2) అంగవైకల్యము 41% నుండి 49% వరకు **రూ. 15,000/-** 3) అంగవైకల్యము 50% ఆపైన **రూ. 20,000/-** చెల్లించబడును. ప్రమాదమునకు గురయిన సంవత్సరములోపు కార్మికులు దరఖాస్తు చేసుకొనవలెను.

**కార్మిక సంక్షేమం - ప్రభుత్వ ధ్యేయం** త్రిప్పి చూడండి

5. **అంత్యక్రియలకు ఆర్థిక సహాయము :** మరణించిన కార్మికుని అంత్యక్రియల ఖర్చులకుగాను **రూ.5,000/-** చెల్లించబడుతుంది. కార్మికుడు మరణించిన తేది నుండి సంవత్సరంలోపు అతని కుటుంబసభ్యులు దరఖాస్తు చేసుకొనవలెను.
6. **వివాహ కానుక :** కార్మికుని కుమార్తె (కుటుంబంలో ఒక్కరికి మాత్రమే) మరియు మహిళా కార్మికురాలి వివాహ సందర్భంగా **రూ. 10,000/-** ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందచేయబడును. కార్మికుని నెలసరి వేతనము **రూ. 16,000/-** మించరాదు. వివాహము అయిన ఆరునెలల లోపు ధరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తు నాటికి కనీసం మూడు సంవత్సరాల సంక్షేమనిధి సభ్యులుగా ఉండాలి.
7. **ప్రసూతి సహాయము :** ఈ పథకము క్రింద ప్రసవించిన మహిళా కార్మికురాలికి మరియు కార్మికుని యొక్క భార్యకు **రూ. 5,000/-** (ఇద్దరు పిల్లలకు మాత్రమే) ఆర్థిక సహాయము అందచేయబడుతుంది. కాన్పు అయిన సంవత్సరం లోపు దరఖాస్తు చేసుకొనవలెను. ఇ.యస్.ఐ వర్తించు కార్మికులకు మరియు యాజమాన్యము ద్వారా ప్రత్యామ్నాయ వైద్య సహాయము పొందుతున్న కార్మికులకు ఈ పథకము వర్తించదు. కార్మికుని నెలసరి వేతనము **రూ. 16,000/-** మించరాదు.
8. **ఆదర్శ కుటుంబ ప్రోత్సాహకం :** ఈ పథకము క్రింద కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి **రూ.2000/-** అందచేయబడును. ఆపరేషన్ అయిన సంవత్సరంలోపు దరఖాస్తు చేసుకోవలెను. కార్మికుని నెలసరి వేతనము **రూ. 16,000/-** మించరాదు. (ఈ పథకమునకు కార్మికుడు, కార్మికురాలు, కార్మికురాలి భర్త, కార్మికుని భార్య అర్హులు).
9. **విద్యాప్రోత్సాహకం :** ప్రతి సంవత్సరం ఈ క్రింది విధముగా స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడును.

   **ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనము :** ● పదవ తరగతి - **రూ.1000/-** ● ఐ.టి.ఐ - **రూ. 1000/-** ● పాలిటెక్నిక్ - **రూ. 1500/-** ● ఇంజనీరింగ్ - **రూ. 2000/-** ● మెడిసిన్ - **రూ. 2000/-** ● లా - **రూ. 2000/-** ● బి.యస్.సి (అగ్రికల్చర్) **రూ. 2000/-** ● బి.ఎస్.సి. (హార్టికల్చర్) **రూ. 2000/-** ● బి.ఎ. ఎం.ఎస్. **రూ. 2000/-** ● బి.డి.ఎస్. **రూ. 2000/-** ● డి.యమ్.ఎల్.టి. **రూ. 2000/-** ● యమ్.ఎల్.టి. **రూ. 2000/-** ● బి.వి.యస్.సి. - **రూ. 2000/-** ● బి.ఫార్మసి - **రూ. 2000/-** ● బి.సి.ఎ. - **రూ. 2000/-** ● యమ్.సి.ఎ. - **రూ. 2000/-** ● బి.బి.ఎ. - **రూ. 2000/-** ● యమ్.బి.ఎ. - **రూ. 2000/-** ● డి.హెచ్.ఎం.ఎస్ - **రూ. 2000/-**

ఈ పథకములలో లబ్ధి పొందుటకు ప్రతి సం॥ జనవరి మొదటి వారం నుండి ఫిబ్రవరి 15వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవలెను. వివరాలకు స్థానిక సహాయకార్మిక అధికారిని సంప్రదించండి. కార్మికుని నెలసరి వేతనము **రూ.16,000/-** మించరాదు.

10. **ప్రత్యేక విద్యా ప్రోత్సాహకం :** వికలాంగులైన విద్యార్థులకు సంవత్సరానికి ఒకసారి **రూ. 4000/-** స్కాలర్‌షిప్ క్రింద అందజేయబడును
11. **కుటుంబ ఆదాయము పెంచుటకు :** కార్మికుల కుటుంబ ఆదాయాన్ని పెంచుటకు కుటుంబ సభ్యులకు కుట్టుపని, ఎంబ్రాయిడరి వంటి వృత్తులలో హైదరాబాద్ లోని కార్మిక సంక్షేమ మండలి కార్యాలయంలో ఉచిత శిక్షణ ఇవ్వబడుచున్నది.
13. **వార్షిక క్రీడోత్సవాలు మరియు సాంస్కృతిక కార్యక్రమములు :** కార్మికులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుటకు ప్రతి సంవత్సరము, కార్మికులకు క్రీడోత్సవములు మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయబడుచున్నవి.

**పైన తెలిపిన సంక్షేమ పథకాల ధరఖాస్తులు www.labour.telangana.gov.in. సైట్ లో పొందగలరు**

పై సంక్షేమ పథకాలను వినియోగించుకొనుటకు స్థానిక కార్మికశాఖ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవలయును.

ఇతర వివరాలకు : 040-27634045

**కార్మిక సంక్షేమం - ప్రభుత్వ ధ్యేయం**

**సంక్షేమ కమీషనరు**